keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా




కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు బుధవారం కరీంనగర్ లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు, ట్రాఫిక్ నియంత్రణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## కార్పొరేట్ కు ధీటుగా

## ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతాం

- ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించేందుకే మన ఊరు మనబడి
- నిరుపేదలకు మెరుగైన విద్యా, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు
- విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్య అందించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కొత్తపల్లి మండలం చింతకుంట లో మా ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. పేదలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, వసతులు లేక చాలామంది పిల్లలు చదువుకు దూరం అయ్యారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యకు ఎవరు కూడా దూరం కావద్దని ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా వేలాది కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ బడులలో భవన మరమ్మత్తులు, పాఠశాలలకు రంగులు, అదనపు గదుల నిర్మాణం, టాయిలెట్స్. కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, లైటింగ్, ఫర్నిచర్, డిజిటల్ తరగతులు పచ్చని పరిసరాలు పరిశుభ్రమైన త్రాగునీరు వంటి 12 రకాల వసతులతో పాఠశాలలను అధునాతన పాఠశాలలుగా తీర్చిదిద్ది బడి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలు కేజీ టు పీజీ వరకు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను అధునీకరణ చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడత 230 పాఠశాలల్లో ఆధునీకరణ కొరకు 92 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడాన్ని చిన్నచూపుగా భావించే పిల్లల తల్లితండ్రులు , తెలంగాణ ఆవిర్భావం తరువాత ఇప్పుడు అదే ప్రభుత్వ పాఠశాలలో సీటు ఇప్పించమని కోరే స్థాయికి తెలంగాణ విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయడం జరిగిందని మంత్రి అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని బాగా చదువుకోని, ప్రజల మన్నలను పొందేలా ఎదగాలన్నారు.

మిగతా 2 వ పేజీలో..

## అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి కేటీఆర్

- బీజేపీ పై పనిగట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తుండు
- ఎంపీ బండి సంజయ్ తీసుకువచ్చిన నిధుల గురించి మంత్రికి అవగాహన లేదు
- విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో కేసీఆర్ రాజరిక పరిపాలన.. తామే దేవుళ్లమని .. తాము చేసిందే వేదం.. శాసనం... అన్నట్టు గా బీఆర్ ఎస్ ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న గవర్నర్, రాష్ట్రపతి లను అందులో ముఖ్యంగా ఆ పదవిలో కొనసాగుతున్న మహిళలను గౌరవించలేని పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ విమర్శించారు. బుధవారం కరీంనగర్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో మంత్రి కేటీఆర్ బీజేపీ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మంత్రి కేటీఆర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గురించి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పు పట్టారు. పదేపదే తప్పుడు ప్రచారాన్ని నిజం చేయాలని మంత్రి కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని, అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్ అయ్యారని ఆమె దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పై వ్యాఖ్యలు చేసే ముందు అవగాహనతో మాట్లాడాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ బండి సంజయ్ కుమార్ వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయిస్తున్నారని, అందులో జగిత్యాల- కరీంనగర్- వరంగల్ నేషనల్ హైవే ఉందని, సిద్దిపేట-హుస్నాబాద్ - ఎల్కతుర్తి రెండు వరుసల రహదారి ఉందన్నారు. ముఖ్యంగా కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఎంపీ బండి సంజయ్ ఎన్నో నిధులు మంజూరు చేయించారని తెలిపారు.ఎంపీ చేపట్టిన ఇలాంటి అభివృద్ధి పనులు మంత్రి కేటీఆర్ కండ్లకు కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

మిగతా 2 వ పేజీలో..

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



ప్రెస్ భవన్‌లో కంటివెలుగు శిబిరం ప్రారంభిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ అదనపు కలెక్టర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరియు 18 సంవత్సరాల పైబడిన వారి కుటుంబ సభ్యుల కోసం రెండురోజులు కంటి వెలుగు శిబిరం ను ఏర్పాటు చేశామన్నారు. ఈ సదవకాశాన్ని పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, వైద్య సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో చదువు కొందరికి మాత్రమే అందుబాటులో ఉండేదని, ఆర్థిక పరిస్థితుల దృశ్యా తల్లితండ్రులు చిన్నతనంలోనే మగపిల్లలను కూలీ పనులకు, ఆడపిల్లలకు పెళ్లీలు చెసేవారని, ఆలాంటి చదువు కొందరికి మాత్రమే కాదు అందరికి అందాలనే సంకల్పంతో కేజి మొదలుకొని పీజీ వరకు ఉచితంగా చదువుకునే అద్భుత అవకాశాలను కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సరస్వతి సమానులని పేర్కోన్నారు. పిల్లలందరు బడి ముగిసి ఇంటికి వెళ్లిన వెంటనే సెల్ ఫోన్, టివి వంటి వాటికి కొంత దూరంగా ఉండాలని, రేపటి రోజు ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగిన మీకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించి సత్కరించుకోవాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అరకొర చదువుకున్నవారిని కూడా టీచర్లుగా నియమిస్తుంటే, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం బాగా చదువుకొని, ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులను సాధించిన వారిని మాత్రమే టీచర్లుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ పిల్లలందరు చదువుకొవడానికి వీలుగా మూడేళ్ల వయస్సులోని పిల్లల కొసం ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాల నుండి 10వ తరగతి వరకు అద్భుతంగా చదువుకునే అవకాశాలను ఒకే పాఠశాలలో కల్పించడం



పాఠశాల భవనం ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

జరిగిందని పేర్కోన్నారు. పాఠశాల విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా వారిలో మానసిక ఉత్సహాన్ని పెంపొందించేలా వాలిబాల్, కబడ్డి వంటి ఆటలు ఆడుకోవడానికి ఆట స్థలాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థికి ఎక్కడ అసౌకర్యం కలుగకుండా మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ, పిల్లలకు మంచి విద్యా అవకాశాలను కల్పించడంతో పాటు చక్కటి వాతావరణాన్ని అందించేలా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా కనీస మౌళిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉన్న 230 పాఠశాలలను జిల్లాలో గుర్తించినట్లు పేర్కోన్నారు. మొదటి విడతలో జిల్లాలో 18 మోడల్ పాఠశాలలను ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, ఎంపీటీసీలు పట్టెం శారదా, భూక్య తిరుపతి నాయక్, జెడ్పీటీసీ కరుణ, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ లక్ష్మి నరసింహ రావు, ఎంపీడీవో అధికారలు, ప్రజాప్రతినిధుల పాల్గోన్నారు.

# అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్లో ఖేల్‌కి మస్త్



పోటీలు ప్రారంభిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని మరియు ఉల్లాసాన్ని కల్పిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్నగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వార్షిక ప్రణాళికలో భాగంగా వేడుకగా నిర్వహించిన అల్ఫోర్స్ క్రీడోత్సవ్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వారు విద్యార్థులను పరిచయం చేసుకొని పోటీలనూ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు కల్గుతాయని, పోటీ తత్వాన్ని రెట్టింపు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు భాధ్యతయుతంగా వారి పిల్లలకు ఇష్టమైన క్రీడా రంగంలో నిపుణులచే శిక్షణ ఇప్పిస్తు వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు విద్యార్థులందరినీ విభజించి వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించామని, అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వార్షికోత్సవ వేడుకలలో బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. రు.వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖో-ఖో, కబడ్డి, త్రోబాల్, వాలీబాల్, ఫుట్బాల్, నెట్బాల్, మ్యూజికల్ చేర్, చెస్, క్యారమ్స్, టేబుల్టెన్నిస్, పరుగుపందెం, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరి ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చారిత్రకమైందని, అందరి ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో సామాన్యుడికి ఉపశమనం కలిగించే విధంగా పన్ను స్లాబులు ఆరు నుంచి ఐదుకు తగ్గించడమే కాకుండా పన్ను మినహాయింపు 5 లక్షల నుండి 7 లక్షల వరకు పెంచడంతో అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు కర్షకులకు అనుకూలంగా బడ్జెట్ నిలిచిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కల సాకారం చేసేలా బడ్జెట్ ఉందని, గ్రామీణ ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేయడం శుభ పరిణామన్నారు. మహిళా సాధికారత కోసం , కర్షకుల కోసం ప్రత్యేక పథకాలు , మధ్యతరగతి ప్రజానీకం కోసం బడ్జెట్లో తీసుకున్న నిర్ణయాలు వారి ఆకాంక్షలు నెరవేర్చేలా ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితులు ఉన్న భారతదేశ బడ్జెట్ మాత్రం సామాన్య జీవుల ఆశలు చిగురించేలా రూపొందించడం చారిత్రకమైందన్నారు.

# అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదన్నారు. ఈటల రాజేందర్ ఉద్యమ నేత ,ప్రజల మెచ్చిన నేతని, వరుసగాఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి తానేంటో నిరూపించుకున్నారన్నారు. మోడీ ప్రభుత్వం పై విష ,అసత్య ప్రచారం మంత్రి కేటీఆర్ కు అలవాటుగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కెసిఆర్ ప్రభుత్వం మార్చిందని ఆమె మండిపడ్డారు. అప్పులు చేస్తున్నా జీతాలు సక్కగ ఇస్తలే.. పథకాలు సక్కగ అమలైతలేవన్నరు.పన్నులు పెంచి.. చార్జీలు పెంచి.. భూములను అమ్మి.. వేల కోట్ల ఆదాయం పొందుతున్న రాష్ట్ర సర్కారు.. చివరికి అప్పులపైనే ఆధారపడుతుందని,ఏటేటా తీసుకుంటున్న అప్పును పెంచుకుంటూ పోతున్నదని. అలా సర్కారు తెచ్చిన రుణాలు బడ్జెట్‌కు రెండింతలయ్యాయనన్నారు. గ్యారంటీల పేరుతో తీసుకున్న అప్పుల్లో రాష్ట్రం దేశంలోనే టాప్‌లో ఉందన్నారు. అప్పు ఇంత చేస్తున్నా సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని,. నిధుల్లోనూ కోతలు పెడుతూ, కేంద్ర నిధులను అడ్డగోలుగా వాడుకుంటూ,. తీసుకుంటున్న అప్పులను ఇష్టారీతిన ఖర్చు చేస్తుందని,సర్కార్ ఉద్యోగులకు టైంకు జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్యస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉండడం



మాట్లాడుతున్న రాణి రుద్రమ

సిగ్గుచేటన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రాబడి పెంచుకునేందుకు జనంపై టాక్స్‌లు, వ్యాట్‌లు వేస్తోందని,అనుకున్న దాని కంటే ఎక్కువే ఆదాయం ఆర్జిస్తోందనీ, ఇన్నేళ్ల కేసీఆర్ సర్కార్ పాలనలో భూముల విలువలు 150 శాతం దాకా పెంచి రిజిస్ట్రేషన్ చార్జీలు అడ్డగోలుగా పెంచిందని,. ఆర్టీఏలో లైఫ్ టాక్స్, క్వార్టరీ టాక్స్, గ్రీన్ టాక్స్, సెస్?ల పేరుతో 30 నుంచి 40 శాతం దాకా బాధిందన్నారు. కరెంట్ బిల్లుల్లో ఏడీసీ చార్జీల పేరుతో వసూలు చేస్తోం దన్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్ వ్యాట్‌ను కేంద్రం తగ్గించుకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం తగ్గించక పోవడంతో ఆ రాబడి కూడా అధికంగానే వస్తోందని,భూముల అమ్మకంతో వేల కోటు ప్రభుత్వానికి చెందిన భూములను వేలంలో అమ్ముతూ రాష్ట్ర సర్కార్ సొమ్ము చేసుకుంటుందని, అభివృద్ధి పేరుతో రైతుల నుంచి భూములు లాక్కుంటూ.. వాటితోనూ ప్రభుత్వం ఆదాయం పొందుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రజల రక్తం తాగుతుందని ఆమె మండిపడ్డారు. ఇలాంటి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంత్రి కేటీఆర్ దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రభుత్వ అప్పుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రాల అభివృద్ధిల కోసమే కేంద్రం అప్పులు చేస్తుందనే విషయం మంత్రి కేటీఆర్ తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. 70 ఏళ్ల దేశ పాలనలో ఎప్పుడు లేని విధంగా మోడీ ప్రభుత్వం దేశ ప్రజల భద్రత ,రక్షణ ,అభివృద్ధి , సంక్షేమంకోసం అనేక చర్యలు చేపడుతుందని, దేశంలోని రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తుందని ,దేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టడానికి శతవిధా ప్రయత్నం చేస్తుందని ఆమె తెలిపారు. సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు,జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జెల్ల సుధాకర్ , కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బల్బీర్ సింగ్, కార్పొరేటర్ రాపర్తి విజయ, మామిడి చైతన్య, ఆవుదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాసం గణేష్, పురం హరి తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ బ్లాస్టింగ్‌ను పరిశీలించిన అధికారులు

కెరటం న్యూస్, గోదావరిఖని

గోదావరిఖని ఓపీసీ 5 ప్రాజెక్టులో జరుగుతున్న భారీ బ్లాస్టింగ్ల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డైరెక్టర్ ఆఫ్ జనరల్ మైనింగ్ సేఫ్టీ,డీజీఎంస్ దన్ బాద్, వారికి స్థానిక 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఫిర్యాదు మేరకు స్పందించిన డీజే డైరెక్టర్లు, కమలేష్ వర్మ, సనత్ కుమార్లు, ఈరోజు డీజీఎంస్ , మీదికి వచ్చి బ్లాస్టింగ్ జరిగే పనితీరును పరిశీలించారు, ప్రతిరోజు, 3.30 నిమిషాలకు జరిగే బ్లాస్టింగ్లు, డీజీఎంస్ రాక తో వారి పర్యవేక్షణలో ఈరోజు 4: 30 నిమిషాలకు బ్లాస్టింగ్ చేయడం జరిగింది, ఈ బ్లాస్టింగ్, ప్రతిరోజు జరిగే విధంగా కాకుండా సింగరేణి వారు వ్యూహాత్మకంగా తక్కువ మోతాదులో బ్లాస్టింగ్ చేయడం వల్ల స్థానిక భగత్ సింగ్ నగర్ ప్రజలు %ణ+మీా% అధికారులకు తమ గోడును విన్నవించుకున్నారు అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తగు చర్యలు తీసుకుంటామని, తక్కువ మోతాదులో బ్లాస్టింగ్ చేయాలని, ప్రజల ఆరోగ్యానికి హాని జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి వారికి ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తో పాటు మాజీ కార్పొరేటర్, షేక్ బాబుమియా, స్థానిక డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



బ్లాస్టింగ్ పరిశీలిస్తున్న అధికారులు